తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 23 సంచిక : 119 | మంగళవారం ఏప్రిల్ 15 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5

ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు
తమన్నా

మిగతాది 8లో

ఇదండీ..కబురు..





# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

## వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

**కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 14:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు.

పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

## మేం రక్షణకు పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు

- » హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- » అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- » వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- » హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



**కబురు న్యూస్,చండీఘడ్,,ఏప్రిల్ 14:** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

2లో..

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

2లో



## గ్రూప్-1లో అవకతవకలపై సీబీఐ విచారణ చేయాలి : కౌశిక్ రెడ్డి



**కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 14:** టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1లో అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని భారాస ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. “కోఠి కళాశాలలోని 18, 19వ సెంటర్లలో 1,490 మంది పరీక్ష రాస్తే.. 74 మంది ఎంపికయ్యారు. 25 సెంటర్లలో 10 వేల మంది రాస్తే కేవలం 69 మంది మాత్రమే ఎంపికయ్యారు. 654 మందికి ఒకేలా మార్కులు ఎలా వస్తాయి ఓ కాంగ్రెస్ నేత కోడలికి ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంక్ వచ్చింది. ఆమె కోఠి కళాశాలలోనే పరీక్ష రాశారు.

2లో..

## రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని బద్నాం చేయొద్దు : శ్రీధర్‌బాబు



**కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 14:** తెలంగాణ భాజపా నేతలు ప్రధాని మోదీ కి తప్పుడు సమాచారం ఇస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని బద్నాం చేయొద్దని హితవు పలికారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ప్రధాని మోదీ ఎలా మాట్లాడారని ప్రశ్నించారు? కంచ గచ్చిబౌలి భూములు అటవీ ప్రాంతం కాదని, వాస్తవాలను కోర్టు ముందు ఉంచుతామని శ్రీధర్‌బాబు చెప్పారు.

## మోడీ కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసింది: మహేష్ గౌడ్



2లో

**కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్?సీయూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు.

## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్ కౌంటర్ దాఖలు

**కబురు న్యూస్,ఢిల్లీ ,ఏప్రిల్ 14** కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వివాదంపై 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్న నేపథ్యంలో ముందుగానే తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. కంచ గచ్చిబౌలి భూములు అటవీ భూములు కావని తెలంగాణ సర్కార్ అంటోంది. దీనిని అనుసరించే కౌంటర్ దాఖలు చేసింది.20 ఏళ్లుగా ఖాళీగా ఉండటం వల్ల అక్కడ పొదలు పెరిగాయని, అటవీ రెవెన్యూ రికార్డుల్లో వాటిని అటవీ భూములుగా పేర్కొనలేదనేది తెలంగాణ ప్రభుత్వ వాదన. ఆ భూములకు ఎలాంటి కంచలేదని, కంచె ఏర్పాటు చేసేందుకు తాము ప్రయత్నం చేశామని, ఈ భూముల్లో ఎలాంటి జంతువులు లేవని కౌంటర్ లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.



2లో

కబురు
KABURU TELUGU DAILY
మంగళవారం ఏప్రిల్ 15 2025

# లాంగ్‌లిస్టులూ... షార్ట్‌లిస్టులూ....

ఆంధ్రప్రదేశ్‌లో వందల ఉగాది పురస్కారాల హడావిడిలో రచయితలు ఉండగా, తెలంగాణలో కంచ గచ్చిబౌలి స్థలాలకు సంబంధించి తమ పర్యావరణ స్పృహను సోషల్ మీడియా పోస్టులతో వెల్లడించే పనిలో సాహితీకారులు ఉండగా దేశాన కొన్ని ఆసక్తికరమైన సాహితీ ఘటనలు చోటు చేసుకున్నాయి. తన మానాన తానుంటూ తన రాతేదో తాను రాసుకుంటూ వచ్చిన హిందీ కవి వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ పురస్కారం ప్రకటించడం వాటిలో ఒకటి. ఆయన సీదాసాదా మనిషి. రచనల శీర్షికలు కూడా బహు సరళంగా ఉంటాయి. 'పనివాడి అంగీ'... 'గోడలో ఒక కిటికీ ఉండేది'... వినోద్ కుమార్ శుక్లా మొదట రచ్చ గెలిచారు. ప్రతిష్ఠాత్మకమైన 'పెన్ నబకోవ్ అవార్డ్'ను 2023 సంవత్సరానికి గెలుచుకున్నారు. ఆ అవార్డు పొందిన ఏకైక భారతీయ కవి ఆయనే. కాబట్టి విలువైన ఆయన సాహిత్యానికి సర్వోత్కృష్ట జ్ఞానపీఠం దక్కడం అందరూ హర్షించారు. శుక్లా గారితో పోటీ పడినవారిలో ఒక తెలుగు పేరు ఉంది. జ్ఞానపీఠం షార్ట్‌లిస్టులో తెలుగు పేరు ఉండటం ఘనతే. రావూరి భరద్వాజ తర్వాత తాము జ్ఞానపీఠ పురస్కారానికి యోగ్యులమని భావిస్తున్నవారు ఉన్నారు. అయితే అలా యోగ్యులమని అనుకునేవారిలో కొందరి పేర్లు హడలిచచ్చేలా ఉన్నాయనే గిట్టనివారూ ఉన్నారు. భారతదేశంలో స్థానికంగా గాని, జాతీయస్థాయిలో గాని షార్ట్‌లిస్టులలో పేరు చేరేవారు కొందరైతే చేర్పించుకునేవారు కొందరు. 'సాహిత్య అకాడెమీ అవార్డు' షార్ట్‌లిస్టుల్లో చేర్చబడ్డాయేమో అనిపించేలా కొన్ని పేర్లు చూసి ఆకలిదప్పులు మాని మంచం పట్టే సాహిత్యాభిమానులు ఉన్నారు. ప్రతిఏటా ఈ షార్ట్‌లిస్ట్ వీరి పాలిట ప్రాణాంతకంగా మారడం ఆందోళనకరం. అయితే అంతర్జాతీయ స్థాయిలో ఇలా చేర్పించుకోవడం సాధ్యం కాదు. అందుకే కన్నడ నేలన ఇప్పుడు సంబరాలు సాగుతున్నాయి. కారణం 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ 2025' షార్ట్‌లిస్ట్‌లో మొదటిసారి కన్నడ పుస్తకానికి చోటు దక్కింది. సీనియర్ కన్నడ రచయిత్రి బాను ముష్తాక్ రాసిన కథాసంపుటి 'హార్ట్ ల్యాంప్' ఈ షార్ట్‌లిస్టులో ఉంది. యాక్టివిస్ట్‌గా ఉంటూ దళిత, మైనార్టీ మహిళా జీవితాలను ఎక్కువగా రాసే బాను ముష్తాక్ పుస్తకంతో పాటు కేవలం 6 పుస్తకాలతో ఉన్న షార్ట్‌లిస్ట్ నుంచి మే 20న విజేతను ప్రకటిస్తారు. 50 లక్షల రూపాయల బహుమతి ఉంటుంది. అదొక్కటే కాదు ఆ నవల ప్రపంచవ్యాప్తంగా పాఠకులకు చేరువవుతుంది. బాను ముష్తాక్ గెలిస్తే కన్నడ భాష ఘనతకు మరో నిదర్శనమవుతుంది. ఇలాగే 2022లో 'రేత్ కీ సమాధి' నవల ఇంగ్లిష్ అనువాదం 'టూంబ్ ఆఫ్ శాండ్'కు గీతాంజలిశ్రీ బుకర్‌ప్రైజ్ గెలుచుకున్నారు. అప్పుడుగాని ఇప్పుడుగాని తెలుగు నవల, కథ ఈ దారుల్లోకి రాకపోవడం మన వరకూ ఘనతే. ప్రపంచ దేశాలలో తెలుగు రాష్ట్రాలలో ఒక జిల్లా అంత ఉన్నవారు, హైదరాబాద్ జనాభా అంత సంఖ్యలో భాషను మాట్లాడేవారు, మన దేశంలో పదేళ్ల కాలంలో కేవలం యాక్సిడెంట్లలో మరణించేంతమంది మాత్రమే రాసే, చదివే భాష ఉన్నవారు కూడా అంతర్జాతీయస్థాయి అవార్డుల లాంగ్‌లిస్టులలో, షార్ట్‌లిస్టులలో కనిపిస్తారు. రెండు కోట్ల మంది జనాభా ఉన్న శ్రీలంక నుంచి ఎందరో అంతర్జాతీయ స్థాయి రచయితలు ఉన్నారు. పది కోట్ల తెలుగు జనాభా నుంచి అంతర్జాతీయ అవార్డుల సంగతి అటుంచి పెంగ్విన్ వంటి ప్రసిద్ధ పబ్లిషర్ల వరకూ చేరే రచనలు ఎన్ని... రచయితలు ఎందరు? 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ 2025' కోసం 12 దేశాల నుంచి 13 మంది రచయితల పుస్తకాలు లాంగ్‌లిస్ట్ అయ్యాయి. విశేషం ఏమిటంటే వీరంతా మొదటిసారి నామినేట్ అయినవారు. బోణి కొట్టి తమ ఉనికి చాటినవారు. వీరి నుంచి ఆరు మందితో షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించారు. ఆ షార్ట్‌లిస్ట్‌లో కన్నడ నుంచి బాను ముష్తాక్ ఉన్నారు. షార్ట్‌లిస్ట్‌ను ప్రకటిస్తూ బుకర్ ప్రైజ్ కమిటి యు.కె.కు చెందిన ట్రాన్స్‌లేటర్ సోఫీ హ్యూస్‌ను ప్రత్యేకంగా ప్రశంసించింది. ఆమె అనువాదం చేసిన రచనలు ఇప్పటికి ఐదుసార్లు లాంగ్‌లిస్ట్‌లో మూడుసార్లు షార్ట్‌లిస్ట్‌లో వచ్చాయి. ఇది రికార్డు. ఇక్కడే తెలుగు వారి ఘనత ఉంది. తెలుగు పుస్తకాలు గతంలో కాని వర్తమానంలోగాని ఇంగ్లిష్‌లో గట్టిగా అనువాదం చేసేవారి సంఖ్య చేతి వేళ్లకు మించి లేకపోవడమే ఆ ఘనత. విదేశాలకు లక్షలమంది తెలుగువారు పైచదువులకు వెళ్లినా వారిలో సాంకేతిక విద్య, దాని వల్ల వచ్చే సంపద లక్ష్యంగా కనిపిస్తుంది గాని లింగ్విస్టిక్స్ చదవడం, ఇతర భాషలు నేర్చి తెలుగు సాహిత్యాన్ని అనువాదం చేయడం అనేదే లేదు. మిగిలిన భాషల వారు ఈ పని చేస్తున్నారు. ప్రపంచ భాషలు నేర్చి తమ సాహిత్యానికి వాహకులుగా మారుతున్నారు. సోఫీ హ్యూస్‌లాంటి వారు మనలో తయారవ్వాలి లేదా మన కోసం రావాలి. సిఫార్సులు, పైరవీలు లేకుండా... గ్రూపులూ గుంపులూ కట్టకుండా మంచి సాహిత్యం కోసం కృషిని లగ్నం చేసిన తెలుగు రచయితలు ఉన్నారు. ప్రపంచం దృష్టికి వెళ్లాల్సిన రచనలు వీరివి కొద్దిగా అయినా సరే ఉన్నాయి. స్థానిక రాజకీయాలకు ఎడంగా జరిగి దేశీయంగా, అంతర్జాతీయ స్థాయిలో మనమేంటి, మనమెక్కడ అనే ఆలోచనతో సాహితీ పరివారం మేలుకోవాల్సిన తరుణం ఇది. రచయితలు, అనువాదకులు, పబ్లిషర్లు, యూనివర్సిటీలు... దండు కట్టి దృష్టి పెట్టగలిగితే నేడు కన్నడ సీమలో జరుగుతున్న సంబరాలు తెలుగులో జరక్కపోవు. షార్ట్‌లిస్టులలో చేరాల్సిన వారి గురించి పట్టకపోతే చేర్చబడేవారే మన ప్రతినిధులుగా కాన వస్తారు.

## గ్రూప్-1లో అవకతవకలపై సీబీఐ విచారణ చేయాలి : కౌశిక్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఉర్దూలో రాసిన 9 మందిలో ఏడుగురు ఎంపికయ్యారు. టాప్100లోనూ ఉర్దూ మీడియం వారు ముగ్గురు ఉన్నారు. 8 వేల మంది తెలుగులో రాస్తే.. 60 మందే ఎంపికయ్యారు.. టాప్ 100లో నలుగురే ఉన్నారు. గ్రూప్-1 అంశంపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? భారాస హయాంలో పేపర్ లీకైతే పరీక్షలు రద్దు చేశాం. కాంగ్రెస్ హయాంలో లీకైతే ఎందుకు రద్దు చేయరు?" అని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్ కౌంటర్ దాఖలు

మొదటి పేజీ తరువాయి

ఎల్లుండి(బుధవారం, ఏప్రిల్ 16వ తేదీ) సుప్రీంకోర్టులో విచారణకు లోపే కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండటంతో న్యాయనిపుణులతో సుదీర్ఘ చర్చల తర్వాత ఓ క్లారిటీకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది.
ఈ భూముల అంశానికి సంబంధించి సుప్రీంకోర్టు ఇప్పటికే తెలంగాణ సర్కారుకు గట్టిగానే మొట్టికాయలు వేసింది. గత విచారణ సందర్భంగా భూముల్ని తదుపరి విచారణ వరకూ కొట్టివేయొద్దని, కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. చెట్ల నరికివేతపై తీవ్రంగా స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాను హడావుడి చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధృవీకరణ నివేదిక తీసుకుందా, దీనికి సంబంధించి అవసరమైన అనుమతులు పొందారా, స్థానిక చట్టాలను అమలు చేశారా అంటూ పలు ప్రశ్నలను సంధించింది.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

## మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పటిష్ఠ రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

మొదటి పేజీ తరువాయి

కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.
అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్ర్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు,
కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.
అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి

## మోడీ కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసింది: మహేష్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములనుద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

మొదటి పేజీ తరువాయి

యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బోధన్ లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 14..**
బోధన్ పట్టణంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి,పంచశీల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా మారిందని దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని సమాన హక్కుల కొరకు జీవితాంతం తపించిన మహా మేధావి మహానుభావుడు ఆయన అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విఠల్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, సీఐ వెంకటనారాయణ పిసిసి డెలికేట్ గంగా శంకర్, డీసీసీబీ డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, మాజీ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, దూప్ సింగ్ నాయక్, బెంజర్ గంగారం, దాము, మాల మహానాడు జిల్లా



అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య, నాయకులు, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఈశ్వర్, రవి, కొంద్ర వెంకటి, కారం స్వామి, దేవేందర్, మోచి శంకర్, విద్యాసాగర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు..హరిజన సుదార సమితి సంఘం ఆధ్వర్యంలో..పట్టణంలోని శక్క ర్ నగర్ కాలనీలో గల హరిజన సుదార సమితి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా హరిజన సుధార సమితి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెరుక స్వామి, రేఖం దాస్ లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన



కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ అన్ని వర్గాల వారి కోసం సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అని ప్రపంచ మేధావి అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కొరకు సమాన హక్కులు కల్పించి భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిజన సుధార సమితి సంఘ సభ్యులు ఆర్ నారాయణ, బాలకృష్ణ, కారం స్వామి, శంకర్, పెరక రాము, తలారి స్వామి, జె.మల్లేశం శివయ్య, పల్లాటి యాదగిరి, రామచందర్, నర్సింగ్ రావు, ప్రవీణ్, నీరడి అశోక్, లింగాల రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 14 :**
బాబా సాహెబ్ 134వ జయంతి సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 80 క్వార్టర్స్ లో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ, మహిళలకు,33శాతం




పార్లమెంటులో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. మహిళలకు ఓటు హక్కు,విద్యా వైద్యం ఆరోగ్యం మహిళలు కూడా మగవారితో సమానంగా సమాజంలో సగంభాగం గుర్తింపు పొందాలని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచి మహిళలు,కూడా బయటకి వచ్చి మన మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తున్నారంటే ఓటు హక్కు వినియోగించుకుంటున్నారంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఉంది అని మనమందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగాన్ని కొంతమంది భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరూ కూడా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు రేపు రానున్న రోజుల్లో పోరాటాలు చేయాల్సిన అవసరం వస్తే అందరూ కూడా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత,జిల్లా నాయకురాలు మాధవి ఐద్వా నాయకులు రేఖ,జ్యోతి,విమల, భాయ్ లతా,కవితా,సునిత, భూలక్ష్మి,లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా ప్రియదర్శిని కాలనిలో అంబేద్కర్ జయంతి

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,ఏప్రిల్ 14:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కాలనిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫాయజ్,మొహమ్మద్ షాదాబ్,ప్రమోద్,బాబు పటేల్,జాదవ్ మంగి లాల్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 14 :**
యువజన కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లి బిసి బాలికల హాస్టల్ లో విద్యార్థునులకు పుస్తకాలు,పెన్నులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక సమానత్వం,అన్యాయాల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆయన అన్నారు. దేశ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను,యువతలో అంబేద్కర్ ఆలోచనలు,సిద్ధాంతాల పట్ల అవగాహన పెంపొందించడం యూత్ కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. అంబేద్కర్ అందించిన



విలువల్ని ఈ తరం యువతలోకి తీసుకెళ్లే లక్ష్యంతో చర్చలు,అవగాహన సదస్సులు ఇతర కార్యక్రమాలు భవిష్యత్తులో నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన అన్నారు. సామాజిక న్యాయం,విద్య,స్వాభిమాన జీవితం వంటి అంశాల్లో అంబేద్కర్ చూపించిన మార్గాన్ని అనుసరించి నడవాలని ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపు ఇచ్చారు. జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామానికి గాంధీ ఆలోచనలతో పాటు అంబేద్కర్ ఆలోచనలను ఆయన సమాజానికి చేసిన సేవలను గ్రామ గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అద్నాన్,ప్రధాన కార్యదర్శులు ఇర్ఫాన్,ఆదిత్య పాటిల్,అర్బన్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సృజన్,శుభం,నార్త్ మండల్ అధ్యక్షులు దినేష్,సాగర్,ముషు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగుల తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం



**కబరు న్యూస్,ఏర్గట్ల,ఏప్రిల్ 14 :**
మండల కేంద్రం ఏర్గట్ల తో పాటు మండలంలోని భట్టాపూర్ గ్రామంలో భారతరత్న రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ యువజన సంఘం గ్రామ యువకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులు వీధి నిర్వహణలో ఉండీ అందుబాటులో లేకపోవడంతో వారి తల్లిదండ్రులను అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి మేమోంట్లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు అధ్యక్షులు కూతురు దిలీప్, ఉపాధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి అజీమ్, గద్దల గణేష్, గ్రామ యువకుడు దయానంద్ నాయక్ మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈరోజు భారతదేశంలో ప్రతి ఒక్కరికి రక్షణ కవచం లో మారిందని, అంబేద్కర్ రాసిన రిజర్వేషన్ తో బిసి, ఎస్సి, ఎస్టి మైనారిటీలతో పాటు అన్ని వర్గాల వారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించరని ఇదంతా అంబేద్కర్ పుణ్యమని వారు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు జితేందర్,గద్దల గణేష్,శ్రీ వర్ధన్,జాకోబ్,సాయి,ఆదర్శ్,గణేష్,తదితరులు పాల్గొన్నారు

# 6వ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి సాయి చైతన్య








**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 14 :**
సైబర్ మోసగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అప్రమత్తం చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సూచించారు. నగరంలోని ఆరో టౌన్ ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును,కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు. 5S విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున,తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని,ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట సౌత్ రూరల్ సీఐ ఎన్.సురేష్ కుమార్,6వ టౌన్ ఎస్ఐ కె.వెంకట్ రావ్,సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,ఏప్రిల్ 14 :**




నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం సోమవారం కొలువుదీంరింది. నిజామాబాద్ బార్ అసోసియేషన్,అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.సాయ రెడ్డి,మాణిక్ రాజులను హడహక్ కమిటీ సభ్యులు ఆకుల రమేష్,నరసింహ రెడ్డి,బాస రాజేశ్వర్ ల ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి జె.వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరితో పాటుగా మహిళా ప్రతినిధి జె. రమాదేవి,కోశాదికారిగా నారాయణ దాస్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్,జి. పి.సు దర్శన్,అదనపు పి.పి.బంటు వసంత్,సీనియర్ జూనియర్ న్యాయ వాదులు ఇతర నూతన కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికలు ఆలస్యంగా జరిగినందున నలుగురితో ప్రమాణ స్వీకారం చేయించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం అందజేయాలి.. రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య

**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 14**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10000 ఇస్తానన్న హామీని ప్రభుత్వం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. సోమవారం కూడా పట్టణంలో రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10వేల రూపాయలు




అందజేయడంతో పాటు, అంగన్వాడీలకు అందిస్తున్న సౌకర్యాలను మధ్యన భోజన కార్మికులకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 27వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ప్రతి ఒక్కరు పాల్గొని సమ్మెకు మద్దతు పలకాలన్నారు. ఏఐటీయూసీ ద్వారానే కార్మికులకు మేలు



జరుగుతుందని, మధ్యాహ్న భోజన కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ,ఆరోగ్య భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కార్మికులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు, డివిజన్ కన్వీనర్ శంకర్, సోఫియా, విజయలక్ష్మి, దశరథ్, బాలరాజు, సురేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY



# దళితుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య...




**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 14 :** దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరానితనం అసమానతలు రూపుమాపుటకు ఎంతో తోడ్పడిన ఘనత డా.బి.ఆర్. అంబేద్కర్ కు దక్కుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు.నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ శాఖ ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని తెలిపారు.ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి,దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన ఫలాలతో నేడు అణగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతూ సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు ఎంతో కృషిచేసిందని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ప్రస్తుతం దేశంలోచట్టాలు సమర్ధవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.ప్రతిఒక్కరు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని,అగ్ర వర్ణల దాడులకు గురైన బాదితులకు సత్వరన్యాయం అందించేందుకు " పోలీస్ శాఖ" నిరంతరం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్ ,నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్,బషీర్,వనజ రాణి,రిజర్వు ఇన్స్ పెక్టర్స్ శేఖర్ బాబు ( ఎంటీఓ),శ్రీనివాస్ (అడ్మిన్),తిరుపతి (వెల్ఫేర్),సతీష్ (హోమ్ గార్డ్స్),ఐ.టి కోర్ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది,సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది,హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.. శ్రీనివాస్ రెడ్డి





**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 14** దేశంలో అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం, అంటరానితనం వివక్షపై అలుపెరిగిన పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిదుర సాయిలు,లక్ష్మీనారాయణ, శంకర్ గౌడ్, కొనల గంగారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, చీకట్ల రాజు, చిరంజీవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్... పోచారం







**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 14** దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడడంతోపాటు, రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పాత బాన్సువాడ లోని అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, కాసుల రోహిత్,మోహన్ నాయక్, ఎజస్,గోపాల్ రెడ్డి, అమీర్ చౌవుస్, మోతిలాల్, లింగమేశ్వర్,హకీమ్,గౌస్, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.... షేక్ జూబేర్





**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 14** దేశంలో బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ యాదవ్, శివ సూరి, సాయిలు, సంజయ్ యాదవ్, గౌస్ శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 14 :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వ్యక్తి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే అని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ..



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 14..** బోధన్ పట్టణంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల కార్యక్రమాల సందర్భంగా సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్, డిఓపి అహ్మద్, రాహుల్, ఫైర్ మెన్లు వంశీకృష్ణారెడ్డి, శ్రీనివాస్, నజీమ్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, మోసిన్ ఖాన్ లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో బల్దియా పనితీరు ఇంతేనా....

- ఇలా ఉంటే అనారోగ్యాలు దరిచేరవా....



**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 14** బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని అర్బత్ కాలనీ, టీచర్స్ కాలనీ, సంగమేశ్వర కాలనీలతోపాటు పలు కాలనీలలో డ్రైనేజీలు చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు పన్నుల వసూల్లలో ఉన్న శ్రద్ధ క్షేత్రస్థాయిలో డ్రైనేజీలను శుభ్రపరచడంలో పూర్తిగా విఫలమవుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దుర్వాసన వెదజల్లి ప్రజలు అనారోగ్యాన బారిన పడుతున్నారని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు పట్టణంలోని పలు కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ కు ఘన నివాళి



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఏప్రిల్ 14 :** టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్,కారర్యదర్శి నేతికుంట శేఖర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సతీశ్,జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు,చిట్టి నారాయణరెడ్డి,జిల్లా కోశాధికారి దినేశ్ బాబు,సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్,పార్థసారథి,అర్బన్ యూనిట్ అధ్యక్షకార్యదర్శులు జాకీర్ హుస్సేన్,మారుతి,ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీన్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీశ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాశ్,గురు చరణ్,స్వామి,ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్, ఏప్రిల్ 14..** బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ క్యాంప్ శివారులో గల చిందుల పోచమ్మ దేవి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండి స్థానిక రైతులు, భక్తులు ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రోడ్డు వేయాలని ప్రభుత్వ అధికారులను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఈరపురం పోశెట్టి, ప్రధాన కార్యదర్శి ఆలూర్ గంగాధర్, కోశాధికారి ఆశోల్ల వీరేశం, పట్టణ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బీర్కూర్ శంకర్, సంగ్రామ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**కబురు న్యూస్,ఏర్గట్ల ఏప్రిల్ 14 :** భారతరత్నం రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.దీనీతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై బోపుల రాము అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను తన సిబ్బందితో కలిసి నిర్వహించారు.అంబేద్కర్ జయంతి వేడుకలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిజెపి పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు,తదితరులు, పాల్గొన్నారు.

కబురు
KABURU TELUGU DAILY
మంగళవారం ఏప్రిల్ 15 2025

# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం







– అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

**కబురు న్యూస్,నిజామాబాద్,ఏప్రిల్ 14 :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు.అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,వివిధ శాఖల అధికారులు,ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు.ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం,సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు.రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన,న్యాయ,కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని,అందరికీ సమాన హక్కులు,ఫలాలు అందుతున్నాయన్నారు.సమానత్వం,సామాజిక న్యాయంతో పాటు అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం,ఆయన విలువల ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పుర ప్రముఖులతో కలిసి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ,ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను,పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని,భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య ,సమానత్వ హక్కులు,ప్రాథమిక హక్కులన్నీ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు.మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు,సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు.ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్,నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ,బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించాలి



– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య...
– విద్యార్థులతో సీపీ సాయి చైతన్య సహపంక్తి భోజనం...

**కబురు న్యూస్,డిచ్ పల్లి,ఏప్రిల్ 14 :** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సీపీ సాయిచైతన్య సూచించారు.ఆదివారం రాత్రి డిచ్ పల్లి మండలం సుద్దపల్లి ఆశ్రమ్ హైస్కూల్ ను సందర్శించారు.విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్,మెడికల్ రూమ్,కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ చేశారు.వాటిని ఏ విధంగా వాడుకుంటున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మట్లాడారు. విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు.విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చున్నారు.ఈ సందర్భంగా నో స్మోకింగ్,నో డ్రింకింగ్,నో డ్రగ్స్ నినాదాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి సీఐ మల్లేష్,డిచ్ పల్లి ఎస్సై ఎం.డి. షరీఫ్,ఆశ్రమ్ హైస్కూల్ టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు పొగతో స్థానికులకు తీవ్ర అస్వస్థత

– ఆసుపత్రి పాలైన కాలనీవాసులు...

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 14 :** డంపింగ్ యార్డ్ లో విపరీతమైన పొగ మంటలు రావడంతో అదివారం రాత్రి 9 గంటలకు స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నగరంలోని 10 వ డివిజన్ లోని 300 క్వార్టర్స్ బీడి వర్కర్స్ కాలనీలో పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బంధులు ఎదుర్కున్నారు. సిపిఎం నగర కార్యదర్శి బేజుగం సుజాత అక్కడి ప్రజల వద్దకు వెళ్లి పరిశీలించగా దాదాపు 9 గంటల నుంచి 1 30 గంటల వరకు ప్రజలతోనే ఉండి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గుర్తించారు. అక్కడ ఉన్న వృద్ధులు చిన్నపిల్లలు శ్వాస ఇబ్బంది సమస్యలతో బాధపడ్డారు అలాగే రాత్రి 1 30 గంటల వరకు



ఇంట్లో పడుకోలేక బయట కూర్చోలేక అవస్థలకు గురై దాదాపు పది మంది వరకు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వారిని పరార్శించిన సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ, ఈ నెల లో డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం జరుగడంతో 6న నిజామబాద్ మున్సిపల్ కమిషనర్ వచ్చి 15 రోజుల్లో ఈ పొగ సమస్య నుంచి మీరు బయట పడే విధంగా మా వంతుగా ప్రయత్నం చేస్తాము.మీకు రక్షణ కల్పిస్తారని హామీ ఇచ్చారన్నారు.కానీ ఈ ఆదివారం విపరీతమైన మంటలు చెలరేగి పొగ రావడంతో అక్కడ ప్రజలు ఆస్పత్రి పాలు అవుతున్నా పట్టించుకోలేదన్నారు.కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలి అక్కడ ఉన్న సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీస్ ని స్థానికులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బస్తివాసులు లావణ్య,కవిత,జ్యోతి,భూలక్ష్మి,సోనీ,లక్ష్మీ,మనమ్మ,రూప, లక్ష్మి,విజయ,గంగాధర్,శ్రీధర్,కళ్యాణ్,సంతోష్,యోగి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

– అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 14 :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం వర్ని చౌరస్తా లో వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంచశీల పథకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని,వ్యక్తి



జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే అని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని సూచించారు.అనంతరం వర్ని రోడ్డు మాల సంఘం సభ్యులు వర్ని చౌరస్తా నుండి పులాంగ్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ని రోడ్డు మాల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్,ముత్యాల మారుతి,నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్,దళిత నాయకులు సోషల్ వర్కర్ బంగారు సాయిలు,సంఘ గౌరవ అధ్యక్షులు దండు చంద్రశేఖర్,ఆకాష్,నాగరాజ్,చిరంజీవి,శోబన్,అడ్వకేట్ రామన్న,వివిధ పార్టీల నాయకులు సంఘ సభ్యులు టి.రాజు,అశోక్,రాజేందర్,శివా,నందు,భీమ్రావు నాందేవ్ అజయ్ సీమ గంగాధర్,కమల బాయ్,గంగాధర్,సంజీవయ్య,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదపు కుట్రలను తిప్పి కొట్టాలి



– మల్యాల గోవర్ధన్ ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి...

**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 14 :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయహస్తం కాలనీలో ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి మల్యాల గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు,కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పంచశీల జెండాను,జై భీమ్ జెండాను నాయకులు ఆవిష్కరించారు.అనంతరం మల్యాల గోవర్ధన్,ధ్యారంగుల కృష్ణ లు మాట్లాడుతూ,దేశ స్వాతంత్రానంతరం భారతదేశాన్ని నవ సమ సమాజ స్థాపన దిశగా రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి ప్రజలకు అందించారు.అత్యంత పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కేంద్రంలో ఉన్న పాలకులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నేడు ఆయనకు అర్పించే నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో రాహుల్.నిర్మల భాయి.సంతోష్.ఆకాష్.రహమత్.కల్పన.లావణ్య.అభయా హస్తం కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ధన్ పాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఏప్రిల్ 14 :** అంబేద్కర్ జయంతి సందర్భంగా ధన్ పాల్ లక్ష్మిభాయ్,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రజలందరికి



హక్కులను కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు.నేటి యువత మహనీయుల జయంతి,వర్ధంతులు జరుపడానికే పరిమితం కాకుండా అంబేద్కర్ ఆశయసాధనకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడు ని హత్య చేసిన ప్రియురాలు అరెస్ట్ .. రిమాండ్ కు తరలింపు: ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్

**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 14:** ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న మడికంటి లావణ్య 35 సం,, (స్వ గ్రామం రాఘవాపురం , చింతలపూడి మండలం ఏలూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ ) అనే మహిళ తన భర్త తో గొడవల వలన విడిపోయి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓ అపార్ట్ మెంట్ లో తన తండ్రి తో కలిసి ఉండేవారు. ఏడాది క్రితం లావణ్య వాళ్ళ తండ్రి మరణించారు. అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తి ఆమె కు పరిచయం అయ్యి , ఇద్దరు కలిసి సత్తుపల్లి లో కిరాయికి రూమ్ తీసుకోని సహా జీవనం సాగిస్తున్నారు. గత 5 నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు వచ్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ పనులు చేస్తూ ఇద్దరు కలసి ఉంటున్నారు. ఇద్దరి మద్య తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఏప్రియల్ 6 వ తేదిన కొసనా రవి ప్రసాద్ సాయంత్రం పూట బాగా మద్యం త్రాగి వచ్చి అనుమానంతో లావణ్య తో గొడవ పడ్డాడు. సుమారు రాత్రి 7:00 నుండి 8:00 గంటల మద్య ఇద్దరు బెడ్ రూమ్ లోనికి వెళ్లి పడుకున్నారు. అతను లావణ్య కుడి చెయ్యి పై గాట్టిగా కొరికాడు. అతని భాదలు తట్టుకోలేక అతన్ని చంపాలనే ఉదేశ్యంతో బనియన్ తో మెడ కు గట్టిగా బిగ్గించి ఊపిరి ఆడకుండా చేసి కాళ్ళ తో తన్నగా అతను క్రింద పడి చనిపోయినాడు.

కబురు
KABURU TELUGU DAILY
మంగళవారం ఏప్రిల్ 15 2025

# రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులకై పోరాడుదాం !

## – సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి



**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం హుజరాబాద్ సిపిఎం ఆఫీసులో జరిగిన మీటింగ్ లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ అంటే రాజ్యాంగం రాశాడు, రిజర్వేషన్లు ఇచ్చాడు అనే పరిమిత అవగాహనతో మాత్రమే ఆయన్ను చూస్తున్నారని. కానీ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం, రాష్ట్రాలు– మైనార్టీలు, కులనిర్మూలన వంటి గ్రంథాలు అధ్యయనం చేస్తే భారత భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలు ఏమిటో అవగతమవుతుందన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దండేసి దండాలు పెట్టి 'జై భీం' అని గట్టిగా నినదించి ఆ తర్వాత ఆయన్ను విస్మరిస్తున్నారు. అంబేద్కర్ ఆశయ వ్యతిరేకులు కూడా ఆ ఒక్కరోజు ఆయన్ను కొనియాడుతున్నారు. అంబేద్కర్ ఈ దేశం కోసం కన్నకలలు, చేసిన కృషిని పట్టించుకోవట్లేదు. ఆయన్ను అందరివాడిగా చూడటానికి అంగీకరించట్లేదు. కులం ఆధారంగానే చూస్తూ అవమానిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భూమి జాతీయకరణ జరగాలని, పరిశ్రమల్లో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని, కార్మికులకు కనీస వేతన చట్టం అమలుకావాలని 1948లోనే చెప్పారు. మహిళ స్త్రీ పురుష సమానత్వం కోరుతూ హిందూ కోడ్ బిల్లు తెచ్చారు. ఆ బిల్లు పార్లమెంటులో ఆనాటి కాంగ్రెస్ అంగీకరించకపోతే కేంద్ర కేబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేస బయటకొచ్చారు. 'కులం పునాదుల మీద ఒక జాతిని, ఒక నీతిని నిర్మించలేం. ముందు కులం పునాదులను కూకటి వేళ్లతో పెకిలించాలి' అన్నారు అంబేద్కర్. కులం పునాదులు హిందూ మతంలో, భూస్వామ్య వ్యవస్థలో ఉన్నాయని చెప్పారు. ఆయన రాసిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 నుండి 19 వరకు కుల, మత, భాష, లింగ భేదం లేకుండా పౌరులందరికి సమాన హక్కులను పొందుపరిచారు. ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను, ఆర్టికల్ 21 తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతకాలని, ఆర్టికల్ 25 నుండి 28 వరకు వ్యక్తిగత మత స్వేచ్ఛను రూపొందించారు. మతాన్ని, దేవుడిని రాజకీయాల్లోకి, పరిపాలనలోకి తేవడం దేశ సమైక్యతను దెబ్బతీస్తుందని నాడే హెచ్చరించారు. కానీ దేశాన్ని ఏలుతున్న బీజేపీ సరిగ్గా మతోన్మాద రాజకీయాలతో దేశభవిష్యత్తును నాశనం చేస్తున్నది.

అంబేద్కర్ ఆశయవిరోధిగా ఉన్న ఆరెస్సెస్–బీజేపీ భావ ప్రకటన స్వేచ్ఛను హత్య చేస్తున్నది. నరేంద్ర ధబోల్కర్, గోవింద్ ఫన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్ వంటి మేధావులను పొట్టన పెట్టుకుంది. కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పనిని పన్నెండు గంటలకు పెంచింది. మహిళా సమానత్వం కోసం అంబేద్కర్ కృషి చేస్తే, నేటి బీజేపీ పాలన మహిళలపై క్రూరమైన హింసను పెంచి పోషిస్తున్నది. లైంగికదాడులు, హత్యలు, గ్యాంగ్ రేపులు, లైంగిక హింస ఈ కాలంలో 250 రేట్లు పెరిగినట్టు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయని అన్నారు. మైనార్టీలను టార్గెట్ చేసుకొని దౌర్జన్యాలు చేస్తూ వారిలో అభద్రతా భావాన్ని సృష్టిస్తున్నది. వ్యక్తిగత మత స్వేచ్ఛను వ్యవస్థపై రుద్ది విద్వేషాలు, దాడులు పెంచి పోషిస్తున్నది. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా కులవివక్ష అంటరానితనం కొనసాగడం దేశ మూఢత్వచాందస భావాల పుణ్యమే. ఆ భావాల్ని ప్రజలు తిప్పికొట్టాలి.అంబేద్కర్ ఆశయాలు సాధించాలనుకునే అభ్యుదయ ప్రగతిశీల భావజాలం కలిగినవారు, కమ్యూనిస్టులు కలసి పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, కదిరి రమేష్, దాట్ల రత్నాకర్, రాచపల్లి లింగయ్య, శంకర్, మాట్ల చిరంజీవి, సారయ్య, వెంకటేష్, రాజు, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 14 :** జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్. శ్రీ రామ్ శ్యామ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సంపల్లీ సంపత్ రావు, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న జాతిలో పుట్టిన గొప్ప మానవతవాదిగా వారు కొనియాడారు .భారత రాజ్యాంగ రచన కోసం వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని వారి సందర్భంగా పేర్కొనడం జరిగింది. సమాజంలో అన్ని వర్గాలకు ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే సామాజిక న్యాయం దక్కుతుందని వారు సూచించిరాని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచనల్లో చిన్న రాష్ట్రాలతోనే భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని ఆనాడే భారత దేశ ప్రజల ఉద్దేశించి మాట్లాడాలని వారి సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు భారత రాజ్యాంగం ఆర్టికల్ 2 ప్రకారం నూతన రాష్ట్రంగా ఏర్పడిందని వారి సందర్భంగా పేర్కొన్నారు. భారత పార్లమెంటు వ్యవస్థ రాజ్యాంగంపై ఆధారపడి పనిచేస్తుందని, మహిళలకు ఓటు హక్కు ఉండాలని మహిళా బిల్లు కోసం ఆనాడు పార్లమెంటులో గళం విప్పి మహిళల అభ్యున్నత కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడిగా వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్లూరు ఈశ్వర్, పోట్టాల మల్లేష్ రాచపల్లి వెంకటేష్ కొమురయ్య,రాజ్ కుమార్ , రాజమౌళి ,శ్రీనివాస్ ,రవీందర్, సతీష్, తిరుపతి, సమ్మయ్య, ఐలయ్య, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన రణవీర్ తైక్వాండో అకాడమీ!





**కబురు న్యూస్,మల్కాజ్‌గిరి మండల ఏప్రిల్ 14:** సైనిక్‌పురిలోని జిబిఆర్ స్పోర్ట్స్ సెంటర్‌లో రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాస్టర్ రమేష్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ రమేష్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి. సమాజంలో నెలకొన్న కుల వివక్షను రూపుమాపడానికి ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన కలలు కన్నారు.డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారు. ఆయన తన జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఆయన బలంగా నమ్మారు. అందుకే అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన రాజ్యాంగ రచనలో పోషించిన పాత్ర ఎంతో కీలకమైనది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందంటే అది డాక్టర్ అంబేద్కర్ గారి మేధాశక్తికి నిదర్శనం.నేటి యువత డాక్టర్ అంబేద్కర్ గారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజంలో సమానత్వం సాధించడానికి కృషి చేయాలి. ఆయన ఆశయాలను నెరవేర్చడమే మనం ఆయనకు అర్పించే నిజమైన గౌరవం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో రణవీర్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ గారికి నివాళులర్పించిన అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మాస్టర్ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ గారి జయంతిని స్ఫూర్తిగా తీసుకొని అందరూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సందేశమిచ్చారు.

# ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన సీపీ



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 14:** మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలో పలు శంకుస్థాపన కార్యక్రమాలు, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు బహిరంగ సభలో పాల్గొనేందుకు సోమవారం మంచిర్యాల కలెక్టరేట్ లోని హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ లో చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...





**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 14:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మోత్కులగూడెం చౌరస్తాలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్బాబు, ప్రజా ప్రతినిధులు పోడేటి రామస్వామి,మారపెల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య, శీలం శ్రీనివాస్, దేషిని కోటి, సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, , శ్రీరామ్ శ్యామ్, కొలకని రాజు, పొనగంటి సారంగం, పాత సత్యం,సాయిని రవి, శ్రీపతి నరేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు, అంబేద్కర్ అంటే ఒక్క్జానం అని, రాజ్యాంగ నిర్మాత, ఓటు హక్కు అనే గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణంలో మనం నివసిస్తున్నామంటే అంబేద్కర్ చేసిన కృషిని వారు కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే రాజ్యాంగం రచించలేదు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగంలో రచించిన ఆర్టికల్ ల ద్వారా ప్రతి ఒక్కరికి గొప్పగా ఉంటున్నాం. ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని వారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీల నాయకులు, మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణీ, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుమ్మనపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 14:** తుమ్మనపల్లి గ్రామంలో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిడిదోడ్డి రాజు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రమేష్ మిడిదొడ్డి రాజు (వెల్డింగ్) మిడిదొడ్డి రవి మిడిదోడ్డి రామారావు మిడిదొడ్డి శ్రీనివాస్ మిడిదొడ్డి చంద్రయ్య మిడిదొడ్డి స్వామి మిడిదొడ్డి కొంరయ్య మిడిదొడ్డి రాజమౌళి తదితరులు పాల్గొన్నడం జరిగింది

# అంబేద్కర్‌కు నామ, సండ్ర, కందాళ నివాళులు

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం
- అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల పాలన అందించారు

**కబురు న్యూస్, ఖమ్మం ఏప్రిల్ 14:**
అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్ నందు మరియు నాయుడు పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.



అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను




అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య,



కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణలో వనజీవి రామయ్య పాత్ర చిరస్మరణీయం - మాజీ ఎంపీ నామ



- వనజీవి రామయ్య కుటుంబానికి నామ పరామర్శ

**కబురు న్యూస్, ఖమ్మం ఏప్రిల్ 14:**
పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య గత శనివారం పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వనజీవి స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి భార్య జానమ్మ, కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. రామయ్య గారి సేవలు అపూర్వమైనవని, ప్రకృతి రక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని నామ గారు పేర్కొన్నారు. వనజీవి గారి ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం, సమాజం కలసి ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రామయ్య గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. నామ వెంట స్థానిక నాయకులు, సన్నిహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనజీవి రామయ్య గారి సేవలు స్మరించుకున్నారు.

**పలు కుటుంబాలకు నామ, సండ్ర పరామర్శ**

ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ హిల్స్ వాస్తవ్యులు సాయి వీడియోస్ అధినేత పాటిబండ్ల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు. ఇట్టి విషయం తెలిసిన నామ వారి స్వగృహానికి వెళ్లి ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి





తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రసాద్ ను పరామర్శించిన వారిలో శ్రీరామ్ హిల్స్ ప్రెసిడెంట్ మనోహర్, కార్యదర్శి రాజేష్, సుజాత రెడ్డి, నంజాల పుల్లయ్య, అప్పారావు, అడపా రామనరసయ్య, వెంకటేశ్వర రావు, తూము ప్రసాద్ ఉన్నారు. ఆ తర్వాత ఇటీవల మృతి చెందిన ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు యర్రా శ్రీకాంత్ స్వగృహానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూలు వేసి నామ నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ మంచి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్ గ్రామం లో గొడవర్తి గౌరమ్మ పెద్ద కర్మ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నామ సోదరుడు



నామ కృష్ణయ్య తో కలిసి హాజరై గౌరమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భర్త గొడవర్తి రామారావు, కుమారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ల తో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి గౌరమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గొడవర్తి రామారావును ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమాల్లో తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వేముల వీరయ్య, ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, బాణాల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, యర్రా రమేష్, రంజిత్, వజనపల్లి శ్రీనివాస్, పద్మనాభల వెంకన్న, కొడగంటి ఆంజనేయులు, కోలేటి నవీన్, సీతయ్య, సొసైటీ ఛైర్మన్ జర్పా ల లక్ష్మణ్, శీలం రవి, మేకల ఉదయ్, అకినేపల్లి వెంకన్న, సీతయ్య, పల్లెగూడెం పార్టీ గ్రామ అధ్యక్షుడు జడపుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు దండగల యల్లయ్య, రెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లపు లక్ష్మయ్య, ఆలకుంట వెంకటేష్, పల్లపు రాము, పల్లపు య, ఎత్తరి రమణయ్య, వల్లపు రాము, దుంప బాబు,చెరుకుపల్లి నవీన్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకళ్ళటమే

## అంబేద్కర్ కు అర్పించటమే నిజమైన నివాళి.

**కబురు న్యూస్, ఖమ్మం ఏప్రిల్ 14:**





పి.మోహన్ రావు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆరెంపుల గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు సోమవారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ దేశంలో వున్న అన్ని వర్గాలకు ప్రజలకు అన్ని రకాల హక్కులను తన రాజ్యాంగంలో కల్పించడం జరుగుతుందన్నారు.యూత్ మొత్తం చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సమాజంలో మంచి పనులు చేయాలని కోరారు.మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నాలుగు కేంద్రాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరెంపుల యూత్ పి రాజీవ్ పి భరత్ పి రమేష్ పి సురేష్ సి హెచ్ వెంకటరమణ అశోక్ ప్రేమదాసు అప్పారావు రాములు మరియు సిఐటియు మండల నాయకులు సుబ్బయ్య దేవుజి నరేష్ పాష నర్సయ్య తదితరులు పాల్గొన్నారు...

# మహా న్యూస్ కెమెరామెన్ పాషా తండ్రికి TWJF నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వాసాగర్ ల పరామర్శ..

- ఆరోగ్య సేవల సమాచారాన్ని అడిగి తెలుసుకున్న TWJF నేతల బృందం.



**కబురు న్యూస్, ఖమ్మం ఏప్రిల్ 14:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ TWJF జర్నలిస్టుల సంక్షేమంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యుల స్థితిగతులు, ఆరోగ్య క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకుంటూ ఉభయకుశలోపరి అన్నట్లుగా ఫెడరేషన్ ముందుకు సాగుతోంది.. కేవలం క్షేమ సమాచారాలతోనే కాకుండా వారికి వారి ఆర్థిక స్థితిగతులు, ఆరోగ్యపరమైన మెరుగైన సేవల అంశాలలో కూడా అప్పటికప్పుడు ప్రభుత్వ ప్రైవేటు వైద్యుల చేత నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఫోన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రక్రియ కూడా కొనసాగుతుంది సోమవారం ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మహా న్యూస్ ఛానల్ కెమెరామెన్ పాషా తండ్రి సర్జరీ చేయించుకుని ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు.. సమాచారం అందుకున్న ఫెడరేషన్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ లు అక్కడికి చేరుకొని మేమున్నాం... మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... వైద్య సేవల అంశంలో కానీ.. ఆర్థిక పరమైన, ఇతర అంశాలలో కానీ దిగులు చెందవద్దని పాషా తండ్రికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.. ప్రస్తుతం పొందుతున్న వైద్య చికిత్సకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అవసరం ఉందని భావిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వైద్య సేవలు అంశంలో నిర్లక్ష్యం చేయవద్దని వారు సూచించారు... వైద్య సేవల అంశంలో తమకు తప్పనిసరి అయితే సంప్రదిస్తామని కెమెరామెన్ పాషా పేర్కొన్నారు.. తన తండ్రి యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఫెడరేషన్ నేతలు రావడం మాలో ఆత్మస్థైర్యాన్ని పెంచిందని అన్నారు. ఫెడరేషన్ నేతలు తమ వద్దకు రాకముందు ట్రీట్మెంట్ అంశంలో కాస్త ఆందోళనలో ఉన్నామని, ఫెడరేషన్ నేతలు పరామర్శ అనంతరం తనకు, తన తండ్రికి ఎంతో మనో ధైర్యాన్ని నింపిందని వారన్నారు. ఈరెండు రోజుల్లో డిస్చార్జ్ అవుతామని, మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం కావాల్సి వస్తే ఫెడరేషన్ నేతలను సంప్రదిస్తామని పాషా తెలిపారు.. పరామర్శించిన వారిలో ఫెడరేషన్ నేతలు ఎస్ కే జానీ పాషా, సాగర్, కెమెరామెన్లు అర్షద్, ఫయాజ్ తదితరులున్నారు.

# మున్నేరు భూ నిర్వాసితులతో ఆందోళన తప్పదు

## - వై విక్రమ్, వై శ్రీనివాసరావు

- తీగల వంతెన షాపు బాధితులను ఆదుకోవాలి...

**కబురు న్యూస్, ఖమ్మం ఏప్రిల్ 14:**
ఖమ్మం నగరంలోని మున్నేరు వరద నుంచి నగరాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు 2013 సంవత్సరం ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, లేనియెడల వాళ్ళు అంతా ఆందోళన బాటలో నడుస్తారు అని %జూవీ% పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మున్నేరు వాల్ నిర్వాసితుల సమావేశం కాల్వడ్డు చిర్రవూరి కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు ఒక తీరుగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నగరంలోనే ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, తగిన నష్టపరిహారం ఇవ్వాలని





డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులకు భూమి ఇవ్వడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించారు.

రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి 2013 చట్టం కింద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు తీగల వంతెన కోసం 100 కుటుంబాలు నష్టపోతున్నారు అని వారికి కూడా తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తీగల వంతెన దాదాపు నయా బజార్ వరుకు రావడంతో అక్కడ చిరు షాపుల యాజమానులు నష్టపోతారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఈ సమస్యపై దశలవారీగా ఆందోళనలు చేస్తామని చెప్పారు. దీనిలో భాగంగా మంగళవారం కలెక్టర్ ను వినతిపత్రం ఇస్తామని, కలెక్టర్ సమాధానం బట్టి ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనువాసురావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, బండారు యాకయ్య, SK ఖాసిం, టి రంగారావు భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు

# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

కబురు సినిమా ఏప్రిల్ 14:




హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

# ఆలోచించి సినిమా చేస్తా

## నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

కబురు సినిమా ఏప్రిల్ 14:

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్ గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది.ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.



# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2

కబురు సినిమా ఏప్రిల్ 14:



తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్లు జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంఛ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టే లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (ఃశపశశశర) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు. మాంసాహారం తీసుకోలేదు. ఎండలో చెప్పులు లేకుండా నటించారు. సాయంత్రానికి కాళ్లు బొబ్బలు ఎక్కాయి. టీ-మ్‌లోని వారంతా కష్టపడ్డారు. అందరికంటే తమన్నా ఎక్కువ శ్రమించారు' అని చెప్పారు. ఇలాంటి సినిమాను రూపొందించాలంటే సవాళ్లు ఎదురవుతాయేమో అనుకున్నాను. షూటింగ్ మొత్తం ప్రశాంతంగా పూర్తయింది. కుంభమేళాలో ఈవెంట్ జరగడం కూడా దేవుడి దయగానే భావిస్తున్నాం. భవిష్యత్తులో శివుడిపై మరో సినిమా చేస్తాను. నేను నమ్మే సిద్ధాంతాలతో రూపొందిస్తాను' అని సంపత్ నంది తెలిపారు.

# కృత్రిమ మేధతో చక్రి స్వర రూపకల్పన

## మాస్ జాతరలో స్పెషల్ అట్రాక్షన్

కబురు సినిమా ఏప్రిల్ 14:

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు-, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు - తమన్నా



కబురు సినిమా ఏప్రిల్ 14:

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్లు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.

# తల్లీ కుమారులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్

కబురు సినిమా ఏప్రిల్ 14:



విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. ఇతర నటులు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com